# పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
9th HAPPY ANNIVERSARY
సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 | సంచిక : 311 | పేజీలు : 4+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | శుక్రవారం 19 జూలై 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## పాలమూరు ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించండి

- కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై సమీక్ష
- కొడంగల్‌లో ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచన
- మద్దూరు రెసిడెన్షియల్ క్యాంపస్ నిర్మాణంపై అధికారులకు పలు సూచనలు



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై గురువారం సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అలాగే కొడంగల్‌లో ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మద్దూరు రెసిడెన్షియల్ క్యాంపస్ నిర్మాణంపై అధికారులకు పలు సూచనలు చేశారు.

## వీధి కుక్కల దాడిలో చిన్నారి మృతి...

### తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం



- కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలన్న హైకోర్టు
- వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని సూచన
- వీధి కుక్కలను నియంత్రించేందుకు స్టెరిలైజ్ చేస్తున్నట్లు తెలిపిన ప్రభుత్వం

హైదరాబాద్ పెన్ పవర్:జవహర్ నగర్‌లో వీధికుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కుక్కల దాడిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ అసహనం వ్యక్తం చేసింది. శునకాల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార

వివరాలు 2లో..

## తెలంగాణ వ్యాప్తంగా రైతుల సంబరాలు..

## సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీలో భాగంగా.. రూ.లక్ష మాఫీకి చర్యలు తీసుకోవడంపై తెలంగాణ వ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరిత ఆదేశాల మేరకు ధరూర్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు . గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి.. మొదటి విడతగా రూ. లక్షలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు.

ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల ర్యాలీ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప

వివరాలు 2లో..

## రైతుబంధు నిధులనే దారి మళ్లించి రుణమాఫీ చేశారు

- రుణమాఫీ పేరిట ప్రభుత్వం తెలంగాణ రైతులను మోసం చేస్తోందని విమర్శ
- రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధులను రుణమాఫీకి మళ్లించారన్న కేటీఆర్
- అర్హులైన వారందరికీ రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్



హైదరాబాద్ పెన్ పవర్:రైతుబంధు నిధులనే దారి మళ్లించి రుణమాఫీ చేశారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు చేశారు.

వివరాలు 2లో..

## ఈ నిధులను రుణమాఫీకే వినియోగించాలి..

## ఇతర అప్పులకు జమ చేయవద్దు

- ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని బ్యాంకర్లకు సూచన
- రూ.2 లక్షలకు పైగా రుణం ఉంటే ఆపై మొత్తాన్ని రికవరీ చేసుకోవాలని సూచన
- ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేశామన్న ఉపముఖ్యమంత్రి



హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రుణమా ఫీకే వినియోగించాలని, ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయవద్దని తెలంగాణ

వివరాలు 2లో..

## ఏం సాధించారని కాంగ్రెస్ సంబరాలు జరుపుకుంటోంది?

- రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? అని ప్రశ్న
- రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా? అని ఆగ్రహం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రుణమాఫీ డ్రామా అని విమర్శ



హైదరాబాద్ పెన్ పవర్:రుణమాఫీ చేశామంటూ కాంగ్రెస్ సంబరాలు చేసుకోవడం విడ్డూరమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏం సాధించారని సంబరాలు

వివరాలు 2లో..

## రేపు మధ్యాహ్నం 12 గంటల్లోపు

## నీట్ ఫలితాలు విడుదల చేయండి

### సుప్రీంకోర్టు ఆదేశాలు

- ఫలితాలను అధికారిక ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి ఆదేశం
- అభ్యర్థుల వివరాలు బహిర్గతం కాకుండా చూసుకోవాలని సూచన
- ఫలితాలు ప్రకటించాలంటూ ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్ట్ నిర్ణయం



హైదరాబాద్ పెన్ పవర్:(శనివారం) మధ్యాహ్నం 12 గంటల్లో నీట్–యూజీ ఫలితాలను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్ట్ గురువారం ఆదేశించింది. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి ఆదేశాలు జారీ చేసింది. నగరాల వారీగా, కేంద్రాల వారీగా అందరి ఫలితాలను విడుదల చేయాలని,

వివరాలు 2లో..

## తెలంగాణలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు

మూడు రోజుల పాటు పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్

రేపటి వరకు ఖమ్మం సహా పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు

పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు మూడు రోజుల పాటు పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పశ్చిమ మధ్య ఆనుకొని

వివరాలు 2లో..

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సవాల్..

## హరీష్ రావు రాజీనామా లేఖ సిద్ధంగా ఉంచుకో..!



హైదరాబాద్ పెన్ పవర్: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ లో రైతులకి రుణమాఫీ సంబరాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ట్రాక్టర్ నడుపుతూ రైతు వేదికవద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావుకు సవాల్ విసిరారు. మీరు మానసికంగా సిద్ధంగా ఉండాలంటూ ... స్పీకర్ ఫార్మెట్ లో

వివరాలు 2లో..

## కృష్ణా నదికి వరద ఉధ్ధృతి..ఆల్మట్టి గేట్లు ఎత్తివేత



హైదరాబాద్ పెన్ పవర్:కృష్ణా నదికి వరద ఉధ్ధృ తి పెరగడంతో ఆల్మట్టి డ్యామ్ గేట్లు ఎత్తివేశారు. దీంతో దిగువన ఉన్న నారాయణపూర్ జలాశయంలోకి వరద చేరుకుంటోంది. నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. మరో రెండు రోజుల్లో జూరాల కూడా నిండనుంది. ఆ తర్వాత శ్రీశైలం డ్యామ్ కు నీటిని వదలనున్నారు. కృష్ణానది పరివాహకగా ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కృష్ణా నదికి వరద ఉధ్ధృతి పెరగడంతో ఆల్మట్టి డ్యామ్ నిండుకుండలా తలపిస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 129టీఎంసీలు కాగా.. ఇప్పటికే 100 టీఎంసీలకు చేరుకుంది. రాగల ( జులై 19 నుంచి) నాలుగు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించడంతో అధికారులు

వివరాలు 2లో..

## ప్రమాదమా..? ఆత్మహత్యా..?

రైలు పట్టాలపై సీపీఐ (ఎంఎల్) నేత మృతదేహం

రామన్నపేట వద్ద రాయల చంద్రశేఖర్ డెడ్ బాడీ లభ్యం

డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి సంతాపం




హైదరాబాద్ పెన్ పవర్: సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు రాయల చంద్రశేఖర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఇవాళ తెలవారుజామున ఖమ్మంకు సమీపంలోని రామన్నపేట దగ్గర రైలు పట్టాలపై పోలీసులు గుర్తించారు. చంద్రశేఖర్ వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నారని కొందరు చెబుతుండగా, ప్రమాదవశాత్తు రైలు ఢీకొని చనిపోయారని బంధువులు

వివరాలు 2లో..

# అమెజాన్ అడవుల్లో అరుదైన తెగ..

### పెరువియన్ అమెజాన్‌లో సంచరిస్తున్న మాష్కో పైరోగా గుర్తింపు

### బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేని అతిపెద్ద స్వదేశీ సమూహం ఇదే

### ఆహారం కోసం అన్వేషిస్తూ లాస్ పీడ్రాస్ నది తీరానికి



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెజాన్ అడవుల్లో సంచరించే అరుదైన తెగకు సంబంధించిన ఫొటోలు, వీడియో తొలిసారి వెలుగులోకి వచ్చాయి. పెరువియన్ అమెజాన్‌లో సంచరిస్తున్న ఈ తెగను మాష్కో పైరోగా గుర్తించారు. సర్వైవల్ ఇంటర్నేషనల్ అనే స్వదేశీ హక్కుల అడ్వకసీ గ్రూప్ ఈ ఫొటోలను విడుదల చేసింది. బాహ్య ప్రపంచంతో ఎలాంటి సంబంధం లేకుండా నివసించే గిరిజన తెగల్లో ఇదే అతిపెద్దదని చెబుతున్నారు. పెరు సమీపంలోని %ఖుం ్రాఅవసత్ఖుం =అజవతీ% లాస్ పీడ్రాస్ నదికి సమీపంలో వీరు సంచరిస్తూ కనిపించారు. ఈ ప్రాంతంలో మాష్కో పైరోలు సంచరిస్తున్నారని చెప్పేందుకు ఇది తిరుగులేని సాక్ష్యమని స్థానిక దేశీయ సంస్థ పెనామడ్ అధ్యక్షుడు ఆల్ఫ్రెడో వర్గాస్ పియో తెలిపారు. ఈ ప్రాంతాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమవడమే కాకుండా లాంగింగ్ కంపెనీలకు ఈ ప్రాంతాన్ని విక్రయించిందని ఆయన ఆరోపించారు. మారుమూల గ్రామాలైన మోంటే సాల్వడో, ప్యూర్టో న్యూవో సమీపంలో ఈ తెగ ఆహారం కోసం అన్వేషిస్తూ ఇలా కెమెరా కంటికి చిక్కింది. ఈ తెగవారు బయటకు రావడంతో స్థానికులకు, వారికి మధ్య పోరాటాలు జరిగే అవకాశం ఉందని పియో ఆందోళన వ్యక్తం చేశారు.

## లాభాల పరంపర.. జీవితకాల గరిష్ఠ స్థాయిలో ముగిసిన దేశీయ మార్కెట్లు

### చరిత్రలో తొలిసారి 81,000 మార్కును అధిగమించిన సెన్సెక్స్

### 24,800 రికార్డు స్థాయి మార్క్ స్థాయికి నిఫ్టీ

### ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్ల పరుగులతో మార్కెట్లలో జోష్



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశీయ ఈక్విటీ మార్కెట్ల లాభాల పరంపర కొనసాగుతోంది. వరుసగా నాలుగవ రోజైన గురువారం కూడా లాభాలను నమోదు చేశాయి. ఐటీ, ఆయిల్, గ్యాస్, ఎఫ్ఎంసీజీ కంపెనీ షేర్లు లాభాల్లో పయనించడంతో ఇరు సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ సెన్సెక్స్ 626.91 పాయింట్లు అంటే 0.78 శాతం వృద్ధి చెంది 81,343.46 వద్ద ముగిసింది. సెన్సెక్స్ సూచీ 81 వేల మైలురాయిని తాకడం స్టాక్ మార్కెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఇక ఎన్ఎస్ఈ నిఫ్టీ రికార్డ్ స్థాయిలో ముగిసింది. గురువారం 187.85 పాయింట్లు అంటే 0.76 శాతం లాభపడి జీవితకాల గరిష్ఠ స్థాయి 24,800.85 వద్ద స్థిరపడింది. ఇంట్రాడే గరిష్ఠంగా 224.75 పాయింట్లు లాభపడి గరిష్ఠంగా 24,837.75ను తాకింది. ఐటీ రంగ షేర్లలో టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా గణనీయమైన లాభాల్లో ముగిశాయి. ఇక సూచీలో బడా కంపెనీ అయిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేర్లలో కొనుగోళ్ల జోరు కూడా మార్కెట్ లాభాలకు దోహదపడింది. జూన్ త్రైమాసికంలో ప్రముఖ ఐటీ కంపెనీల ఫలితాలు మెరుగ్గా ఉండవచ్చనే అంచనాలు, రూపాయి బలహీనపడటంతో ఈ రంగ షేర్లలో పెట్టుబడులకు ఇన్వెస్టర్లు మొగ్గుచూపారని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషించారు. సెప్టెంబరు నాటికి అమెరికా ఫెడ్ రేటు తగ్గించవచ్చుననే అంచనాల నేపథ్యంలో యూఎస్ బాండ్ ఈల్డ్‌లకు బదులు భారతీయ ఈక్విటీలలోకి పెట్టుబడులకు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మొగ్గుచూపాయని చెప్పారు. కాగా మార్కెట్లు లాభాల్లో ముగిసినప్పటికీ ఏషియన్ పెయింట్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్ వంటి ప్రధాన షేర్లు నష్టాల్లో ముగిశాయి.

## తమ కార్యకర్త రషీద్ హత్యపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేసిన వైసీపీ

### ఏపీలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని ఆరోపణ

### వెరీ బ్యాడ్ మార్నింగ్ అంటూ రాష్ట్రపతికి వైసీపీ ట్వీట్

### రాష్ట్ర ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి



**హైదరాబాద్ పెన్ పవర్:** 'మేడం ప్రెసిడెంట్.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది వెరీ బ్యాడ్ మార్నింగ్' అంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వైసీపీ ట్వీట్ చేసింది. ఏపీలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని ఆరోపించింది. రాష్ట్రపతి కలగజేసుకుని ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి చేసింది. ఈమేరకు గురువారం ఉదయం వైసీపీ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ లో ఆ పార్టీ పోస్టు పెట్టింది. పల్నాడు జిల్లా వినుకొండలో వైసీపీ కార్యకర్త దారుణ హత్యను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసింది.వెంటనే ప్రెసిడెంట్ జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ విషయంలో ప్రతి భారతీయుడూ తమకు మద్దతు పలకాలని ట్వీట్ లో వైసీపీ కోరింది. వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్ బుధవారం దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. అయితే, ఈ హత్యకు పాతకక్షలే కారణమని పల్నాడు ఎస్పీ శ్రీనివాస్ రావు మీడియాకు వెల్లడించారు. దీనిపై వైసీపీ నేతలు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరవయ్యాయని, వైసీపీ నేతలకు రక్షణ లేకుండా పోయిందని మండిపడుతున్నారు.

## డ్యాన్స్ చేస్తూ కారు నడిపిన మహిళలు.. వారి సంగతేంటో చూడమని పోలీసులకు ఆదేశాలు..

### మహీంద్రా థార్‌ను డ్రైవ్ చేస్తూ డ్యాన్స్ చేసిన మహిళ

### పక్కనే కూర్చున్న మరో మహిళతో కలిసి స్టీరింగ్ వదిలి చిందులు

### యూపీలోని ఘజియాబాద్-ఢిల్లీ మార్గంలో ఘటన

### ఇలాంటి వారి వల్లే ఇతరుల ప్రాణాలు ప్రమ్షాదంలో పడుతున్నాయన్న నెటిజన్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** సోషల్ మీడియాలో పేరు తెచ్చుకోవాలన్న తపనతో కొందరు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారు. రీల్స్ మోజులో ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. రోజుకోచోట ఇలాంటి ఘటనలు వెలుగుచూస్తున్నా మార్పు మాత్రం కనిపించడం లేదు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఇలాంటి రిస్కీ రీల్ చేస్తున్న ఇద్దరు మహిళల వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.
మహీంద్రా థార్ ఎస్‌యూవీని డ్రైవ్ చేస్తున్న మహిళతోపాటు ఆమె పక్కన కూర్చున్న మహిళ డ్యాన్స్ చేస్తూ ప్రమాదకరంగా కారును నడిపారు. ఓ పాటకు వారిద్దరూ చేతులు ఊపుతూ పాటకు అనుగుణంగా శరీరాన్ని కదపడం కనిపించింది. డ్రైవింగ్ సీట్లో ఉన్న మహిళ స్టీరింగ్ వదిలి స్టెప్పులేసింది. ఘజియాబాద్-ఢిల్లీ మార్గంలోని ఎన్ఎస్9పై ఈ ఘటన జరిగింది. ఈ వీడియోను ఎక్స్ యూజర్ ఒకరు షేర్ చేస్తూ.. ఆమె తనంత తానుగా చనిపోవడంతోపాటు మరికొందరి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేయబోతున్నదని రాసుకొచ్చాడు. ఘజియాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లే మార్గంలో ఈ ఘటన జరిగినట్టు పేర్కొన్నాడు. వీడియో కాస్తా పోలీసు శాఖ దృష్టిలో పడడంతో, వారి సంగతేంటో చూడాలని ఘజియాబాద్ పోలీసులను ఆదేశించింది. ఇలాంటి వారివల్లే రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ఓ యూజర్ ఆగ్రహం వ్యక్తం చేస్తే, ఇలాంటి వారి వల్లే ఇతరుల ప్రాణాలు రిస్క్‌లో పడుతున్నాయని మరొకరు ఆవేదన వ్యక్తం చేశారు. వీరు మాత్రమే కాదని, చాలామంది డ్రైవ్ చేస్తూ ఫోన్ మాట్లాడడం, వాట్సాప్ మెసేజ్‌లకు ప్రతిస్పందించడం, సడన్‌గా వేగాన్ని తగ్గించడం, ఒక లైన్‌లోంచి అకస్మాత్తుగా మరో లైన్‌లోకి దూసుకురావడం, బిగ్గరగా హారన్ కొట్టడం వంటివి చేస్తున్నారని ఇంకో యూజర్ కామెంట్ చేశాడు.

## యూపీలో పట్టాలు తప్పిన చండీగఢ్-డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు

### ఘటనాస్థలికి చేరుకున్న సహాయక సిబ్బంది

### క్షతగాత్రులు ఆసుపత్రికి తరలింపు

### అధికారులకు ఫోన్ చేసి వివరాలు ఆరా తీసిన ముఖ్యమంత్రి యోగి

### హెల్ప్ లైన్ నెంబర్లు విడుదల చేసిన ఈస్టర్న్ రైల్వే



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరప్రదేశ్‌లో రైలు ప్రమాదం జరిగింది. చండీగఢ్-డిబ్రూగడ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గోండా - మన్కాపూర్ సెక్షన్‌లో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే సహాయక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు సరైన చికిత్స అందించాలని ఆదేశాలు జారీ చేశారు.చండీగఢ్-డిబ్రూగడ్ ఎక్స్‌ప్రెస్ రైలు 12 కోచ్‌లు పట్టాలు తప్పాయి. ఝులాహి రైల్వే స్టేషన్‌కు కొన్ని కిలో మీటర్ల సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. కోచ్‌లలో ఒకటి పల్టీ కొట్టింది. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈస్టర్న్ రైల్వే హెల్ప్ లైన్ నెంబర్లు ఇచ్చింది.

## కొండెక్కుతున్న టమాటా ధర.. విశాఖలో సెంచరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగు రాష్ట్రాల్లో టమాటా ధర చుక్కలను తాకుతోంది. రోజురోజుకూ పెరిగిపోతూనే ఉంది. ఇటీవల విజయవాడ మార్కెట్లో కిలో టమాటా రూ.64 పలకగా.. తాజాగా విశాఖపట్నంలో కిలో రూ.100 కు చేరింది. మార్కెట్ లో భగ్గుమంటున్న కూరగాయల ధరలతో సామాన్యులు బేంబేలెత్తిపోతున్నారు. దాదాపుగా అన్ని కూరలలోనూ టమాటాలను వాడుతుంటారని, పెరిగిన ధరల కారణంగా టమాటాలను కొనే పరిస్థితి లేదని వాపోతున్నారు. టమాటాలతో పాటు ఇతర కూరగాయల ధరలు కూడా మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేవని చెబుతున్నారు. ఇలాగే పెరిగితే తమ పరిస్థితి ఏంటని వాపోతున్నారు. గత ప్రభుత్వం కూరగాయల ధరల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కొత్త ప్రభుత్వమైనా స్పందించి కూరగాయల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## మరణం అనివార్యం.. విధి నుంచి ఎవరూ తప్పించుకోలేరు.. తొక్కిసలాట ఘటనపై భోలేబాబా

### హత్రాస్ తొక్కిసలాట ఘటనలో 121 మంది మృతి

### తీవ్ర విచారం వ్యక్తం చేసిన భోలే బాబా

### ముందో, వెనకో.. ఏదో ఒక రోజు అందరం వెళ్లిపోవాల్సిందేనని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** హత్రాస్ తొక్కిసలాట ఘటనపై స్వయం ప్రకటిత బాబా నారాయణ్ శంకర్ హరి అలియాస్ భోలేబాబా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనలో 121 మంది ప్రాణాలు కోల్పోవడంపై విచారం వ్యక్తం చేస్తూనే.. మరణం అనివార్యమని, విధిరాతను ఎవరూ తప్పించలేరని పేర్కొన్నారు. ముందో, వెనకో ప్రతి ఒక్కరూ తప్పక మరణించాల్సిందేనని వ్యాఖ్యానించారు. "జులై 2 నాటి హత్రాస్ ఘటన తర్వాత మనమందరం తీవ్రమైన డిప్రెషన్‌లో ఉన్నాం. అయితే విధిని ఎవరూ తప్పించుకోలేరు. ఎవరొచ్చినా రాకున్నా సరే, ఏదో ఒకరోజు ముందో, వెనకో వెళ్లిపోవాల్సిందే" అని వ్యాఖ్యానించారు. కొందరు వ్యక్తులు తమ సంస్థ నిర్వహిస్తున్నఆధ్యాత్మిక విధానాల పరువు తీసేందుకు ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే తొక్కిసలాట జరిగిందని భోలే బాబా పేర్కొన్నారు. దీనివెనక కుట్ర ఉందని ఆరోపించారు.

## 'ఏం జరిగినా ముందు టీడీపీ మీద తోసేయడమే..' అంటూ మండిపడిన టీడీపీ!

### వినుకొండ మర్డర్ పై టీడీపీ రియాక్షన్

### హతుడు, హంతకుడు ఇద్దరూ వైసీపీ కార్యకర్తలేనని వివరణ

### వినుకొండ వైసీపీ నేత పీఎస్ ఖాన్ అనుచరులేనని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో ఏం జరిగినా ముందు టీడీపీ మీద తోసేయడమే పనిగా పెట్టుకుందని వైసీపీ పార్టీపై అధికార పార్టీ మండిపడింది. వినుకొండలో బుధవారం జరిగిన వైసీపీ కార్యకర్త రషీద్ హత్యపై ట్విట్టర్ లో స్పందించింది. 'పొద్దున్నే 3 గంటలకు ఫోన్ చేసి బాబాయ్‌ని లేపించి, చంద్రబాబు చంపాడని పేపర్ లో వేసిన నీచ చరిత్ర వీళ్ళది.. ఏది జరిగినా, ముందు టీడీపీ మీద తోసేయటమే' అంటూ టీడీపీ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ లో పోస్ట్ చేసింది. బుధవారం జరిగిన దారుణ హత్యలో చనిపోయిన రషీద్, చంపిన షేక్ జిలానీ.. ఇద్దరూ వైసీపీ కార్యకర్తలేనని ట్వీట్ లో పేర్కొంది. ఇద్దరూ వైసీపీ నేత, స్థానిక రౌడీగా పేరొందిన పీఎస్ ఖాన్ కు ప్రధాన అనుచరులేనని వెల్లడించింది. సదరు పీఎస్ ఖాన్ వైసీపీ చీఫ్ జగన్ కు ప్రధాన అనుచరుడని వివరించింది. అయితే, తప్పు ఎవరు చేసినా తప్పేనని, తప్పు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాల్సిందేనని స్పష్టం చేసింది. గడిచిన ఐదేళ్లలో విచ్చలవిడిగా ప్రవర్తిస్తూ రెచ్చిపోయిన వైసీపీ సైకోలకు పట్టిన మదం దించి, వారు చేసే దారుణాలను ఆపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేసింది. రాష్ట్రంలో గంజాయిని అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.

# 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో తొలిసారి.. సంచలన రికార్డు సృష్టించిన ఇంగ్లండ్

**కేవలం 4.2 ఓవర్లలోనే 50 పరుగుల స్కోర్ అందుకున్న ఇంగ్లండ్ జట్టు**

**టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా 50 పరుగుల స్కోర్ సాధించిన జట్టుగా రికార్డు**

**వెస్టిండీస్‌పై రెండో టెస్ట్ మ్యాచ్‌లో చెలరేగిన ఇంగ్లండ్ ఓపెనర్లు బెన్ డకెట్ – ఒలీ పోప్**



**హైదరాబాద్ పెన్ పవర్:** టెస్టు క్రికెట్‌లో బజ్‌బాల్ (దూకుడుగా బ్యాటింగ్) వ్యూహాన్ని అనుసరిస్తున్న ఇంగ్లండ్ జట్టు సంచలన రికార్డు సృష్టించింది. నాటింగ్‌హామ్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండవ టెస్టు మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ కేవలం 4.2 ఓవర్లలో 50 పరుగుల స్కోరును అందుకుంది. పవర్ హిట్టింగ్ జోడీ బెన్ డకెట్ ఒలీ పోప్‌ల దూకుడికి సునాయసంగా ఈ స్కోరుని చేరుకుంది. కాగా 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఒక జట్టు 27 బంతుల్లోనే 50 పరుగుల మార్క్‌ను చేరుకోవడం ఇదే తొలిసారని గణాంకాలు చెబుతున్నాయి. 1994లో ఓవల్ మైదానంలో దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ 4.3 ఓవర్లలో 50 పరుగులు చేయగా.. ఇప్పుడు 26 బంతుల్లోనే 50 పరుగులు సాధించి తన రికార్డును తానే బద్దలు కొట్టింది.

**టెస్ట్ క్రికెట్‌లో వేగంగా 50 రన్స్ సాధించిన జట్లు ఇవే..**

1. వెస్టిండీస్‌పై ఇంగ్లండ్(2024)– 4.2 ఓవర్లు
2. దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ (1994) – 4.3 ఓవర్లు
3. శ్రీలంకపై ఇంగ్లండ్ (202) – 4.6 ఓవర్లు
4. పాకిస్థాన్‌పై శ్రీలంక(2004) – 5.2 ఓవర్లు –
5. ఇంగ్లండ్‌పై భారత్ (2008) – 5.3 ఓవర్లు
6. వెస్టిండీస్‌పై భారత్ (2023) – 5.3 ఓవర్లు

కాగా నాటింగ్‌హామ్‌లోని ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా గురువారం ఇంగ్లండ్–వెస్టిండీస్ జట్ల మధ్య రెండవ టెస్టు మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచిన వెస్టిండీస్ కెప్టెన్ క్రైగ్ బ్రాత్‌వైట్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. ప్రత్యర్థి ఇంగ్లండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు.

**తుది జట్లు ఇవే..**

ఇంగ్లండ్: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జామీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గుస్ అట్కిన్సన్, మార్క్ ఉడ్, షోయబ్ బషీర్.

వెస్టిండీస్: క్రైగ్ బ్రాత్‌వైట్ (కెప్టెన్), మికిల్ లూయిస్, కిర్క్ మెకెంజీ, అలిక్ అథానాజ్, కావెం హాడ్జ్, జాసన్ హోల్డర్, సిల్వా (వికెట్ కీపన్), కెవిన్ సింక్లైర్, అల్జారీ జోసెఫ్, షమర్ జోసెఫ్, జేడెన్ సీల్స్.

# అమెరికాలో టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లు నిర్వహణ ఫలితం.. ఐసీసీకి రూ.167 కోట్లు నష్టం

**అత్యధిక మ్యాచ్‌లు అమెరికాలోనే నిర్వహణ**

**ప్రేక్షకులు లేక వెలవెలబోయిన స్టేడియాలు**

**భారీ ఆర్థిక నష్టాన్ని మూటగట్టుకున్న అంతర్జాతీయ క్రికెట్ మండలి**

**కొలంబో వేదికగా జరిగే వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ అంశంపై చర్చించే అవకాశం**




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవలే ముగిసిన టీ20 వరల్డ్ కప్ 2024 మ్యాచ్‌ల్లో కొన్నింటిని అమెరికాలో నిర్వహించడం అంతర్జాతీయ క్రికెట్ మండలిని (ఐసీసీ) భారీగా దెబ్బతీసింది. ఐసీసీకి ఏకంగా రూ.167 కోట్ల నష్టం వాటిల్లిందని పలు కథనాలు పేర్కొంటున్నాయి. శ్రీలంక రాజధాని కొలంబోలో శుక్రవారం మొదలుకానున్న ఐసీసీ వార్షిక సమావేశంలో ఈ అంశంపై కూడా చర్చించనున్నట్టు తెలుస్తోంది. వార్షిక సర్వసభ్య సమావేశంలో చర్చించాలని నిర్ణయించిన తొమ్మిది పాయింట్ల ఎజెండాలో ఈ అంశం లేకపోయినప్పటికీ 'పోస్ట్ ఈవెంట్ రిపోర్ట్'గా టీ20 వరల్డ్ కప్ నష్టంపై చర్చించనున్నారని పీటీఐ కథనం పేర్కొంది. కాగా టీ20 వరల్డ్ కప్ 2024లో ఎక్కువ మ్యాచ్‌లను అమెరికాలోనే నిర్వహించారు. ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్‌ను కూడా అమెరికాలోని న్యూయార్క్ లో నిర్వహించారు. బేస్‌బాల్ అమితంగా ఇష్టపడే అమెరికన్లు క్రికెట్‌ను పెద్దగా ఆదరించకపోవడమే ఐసీసీ నష్టాలకు కారణంగా ఉంది. ఒకటి రెండు మ్యాచ్‌లు మినహా అమెరికాలో జరిగిన అన్ని మ్యాచ్‌ల్లోనూ ప్రేక్షకులు లేక మైదానాలు వెలవెలపోయాయి.
కాగా రేపు (శుక్రవారం) కొలంబోలో జరిగే ఐసీసీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఐసీసీ తదుపరి ఛైర్మన్ ఎవరనే అంశంపై చర్చించనున్నారు. బీసీసీఐ సెక్రటరీ జై షాను ఐసీసీ ఛైర్మన్‌గా నియమించే అవకాశాలు ఉన్నాయంటూ కథనాలు వెలువడుతున్నాయి.

# శ్రీలంక మాజీ క్రికెటర్ హత్య.. భార్య, పిల్లల ముందే కాల్చివేత

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీలంక మాజీ క్రికెటర్ ధమ్మిక నిరోషణ (41) దారుణహత్యకు గురయ్యాడు. మంగళవారం రాత్రి అంబలంగోడాలోని అతడి నివాసంలో భార్య, పిల్లల ముందే ఓ దుండగుడు తుపాకీతో కాల్చి చంపాడు. హత్యకు పాల్పడ్డ దుండగుడిని గుర్తించేందుకు పోలీసులు రంగంలోకి దిగి, దర్యాప్తు చేస్తున్నారు. దీనిని ముఠా కక్షలుగా భావిస్తున్నామని, నిందితుడిని పట్టుకునేందుకు అన్వేషిస్తున్నట్టు శ్రీలంక పోలీసు అధికారులు వెల్లడించారు. నిరోషణ 2002లో శ్రీలంక అండర్–19 క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఫాస్ట్ బౌలర్ అయిన నిరోషణ శ్రీలంక జాతీయ జట్టుకు అతడు ఎంపిక కాలేకపోయాడు. తక్కువ వ్యవధిలోనే అతడి క్రికెట్ కెరియర్ ముగిసిపోయింది. 2000లో శ్రీలంక తరపున అండర్–19లోకి అరంగేట్రం చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో గాలే స్పోర్ట్స్ క్లబ్ తరపున ఆడాడు. అండర్ –19 జట్టుకు నిరోషణ సారధ్యం వహించినప్పుడు ఏంజెలో మాథ్యూస్, ఉపుల్ తరంగ, ఫర్వీజ్ మహరూఫ్ జట్టులో ఉన్నారు. ఇక అతడు 12 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 26.89 బౌలింగ్ సగటుతో 19 వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్ విషయానికి వస్తే, 19 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 14.94 సగటుతో 269 పరుగులు చేశాడు.





# అనుపమ నెక్ట్స్ ప్లాన్ మార్చాల్సిందే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** మలయాళ భామ అనుపమ తెలుగులో ఎంట్రీ ఇచ్చే టైం లో గ్లామర్ షోకి చాలా దూరంగా ఉంటూ వచ్చింది. కానీ కెరీర్ లో ముందుకు వెళ్లాలంటే గ్లామర్ గా కూడా మెప్పించాల్సిందే అని ఫిక్స్ అయిన అమ్మడు ఆశిష్ రెడ్డితో చేసిన రౌడీ బోయ్ తో లిప్ లాక్ తో రెచ్చిపోగా సిద్ధు జొన్నలగడ్డతో చేసిన టిల్లు స్క్వేర్ తో హాలిలిట్ షోతో అదరగొట్టేసింది. టిల్లు స్క్వేర్ హిట్ ఫ్యాక్టర్స్ లో అనుపమ చేసిన స్కిన్ షో కూడా ఒక కారణమని చెప్పొచ్చు. అనుపమ పరమేశ్వరన్ లోని ఈ సెకండ్ వెర్షన్ ఆడియన్స్ కు మాంచి కిక్ ఇస్తుంది. సినిమాలే కాదు ఫోటో షూట్స్ లో కూడా అనుపమ ఏమాత్రం తగ్గట్లేదు. అనుపమలోని ఈ మార్పుని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నా కొందరు అభిమానులు మాత్రం కాస్త ఫీల్ అవుతున్నారు. ఇదిలాఉంటే టిల్లు స్క్వేర్ లో తన గ్లామర్ షోతో కుర్రాళ్లను బుట్టలో వేసుకున్న అనుపమ ఇక మీదట డోస్ మరింత పెంచాలని నిర్ణయించుకుంది.
అంతేకాదు కేవలం గ్లామర్ షోనే అన్నట్టు కాకుండా తను ఎంచుకునే పాత్రలకు కూడా మంచి వెయిట్ ఉండేలా అనుకుంటుంది. అనుపమను ఇన్నాళ్లు ఒక టైపు సినిమాల్లోనే చూస్తామని భావించిన ఆడియన్స్ కు తన గ్లామర్ టర్న్ కూడా చూపించి అలరించింది. సో ఇక మీదట అమ్మడు ఎలాంటి పాత్రలకైనా రెడీ అనేస్తుంది. టిల్లు స్క్వేర్ తర్వాత అనుపమకు డిమాండ్ పెరిగిందని తెలుస్తున్నా ఎలాంటి సినిమా పడితె అలాంటి సినిమాలో నటిస్తే మాత్రం అమ్మడు మళ్లీ కెరీర్ రిస్క్ లో పడే ఛాన్స్ ఉంటుంది.
మరి అనుపమ నెక్ట్స్ ప్లాన్ ఎలా ఉండబోతుంది. కేవలం గ్లామర్ నే నమ్ముకుంటుందా లేదా తన పత పద్ధతిలో అభినయానికి ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తుందా అన్నది చూడాలి. టిల్లు స్క్వేర్ వల్ల మైలేజ్ పెరిగినా సరే అనుపమ ఇంకా సినిమాలు సైన్ చేసే విషయంలో ఆలోచిస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తనను తాను వెరైటీగా ప్రాజెక్ట్ చేసుకోవాలని భావించి తీసుకున్న ఈ మేకోవర్ ఆమె కెరీర్ కు బాగానే హెల్ప్ అయ్యేలా ఉంది. టిల్లు స్క్వేర్ తో టాలీవుడ్ లో స్పెషల్ డిస్కషన్ గా మారిన అనుపమ ఇక మీదట ఇలాంటి దూకుడే కొనసాగించాలని ఫిక్స్ అయ్యింది.





**చంపు! తమన్నా బ్లాక్ డ్రెస్ షోస్టాపర్**

**నటి అప్స్ ది గ్లామ్ కోటియంట్**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com